

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

పింఛన్ దారుల విషయంలో రాష్ట్ర హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలకు ఇంకొక ప్రభుత్వం అయితే సిగ్గుతో ఉరేసుకుని చచ్చేది.



వాతావరణం

33° ⌄24°-32°

గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| సోమ | మంగళ | బుధ |
| --- | --- | --- |
| 31° | 32° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



> తెలుగు భాష ప్రాచీనమైనది. అయినా తెలుగుజాతి పుట్టలేదు. మదరాసీ పరదాలు తెలుగుజాతి వైశిష్ట్యాన్ని మరుగున పడేశాయి. ఎన్ టి రామారావు వాటిని తొలగించి వెలుగు ప్రసాదిస్తే, చంద్రబాబునాయుడు దానిని విశ్వమంతా వ్యాప్తి చేశారు.

# తెలుగువెలుగులు

## సంక్షేమానికి సరికొత్త భాష్యం చెప్పిన టిడిపి

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు అన్న నినాదానికి సజీవరూపం కల్పించిన తెలుగుదేశం పార్టీ. రాష్ట్రంలో తొలిసారి తెలుగుదేశం పార్టీ అధికార పీఠం అధిరోహించి సరిగ్గా నాలుగు దశాబ్దాలు అయింది. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిగా 1983వ సంవత్సరం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ రాకతో దేశ రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. రాజకీయ నిఘంటువులలో సంక్షేమానికి కొత్త నిర్వచనం చోటుచేసుకున్నది. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలో అధికారం చేపట్టడం అప్పట్లో ఇక చరిత్ర. తెలుగుదేశం కేవలం అధికారం కోసం కాకుండా ఒక సామాజిక విప్లవానికి నాంది పలికిన పార్టీగా నేటికీ కొనసాగుతున్నది. నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబునాయుడు లు తెలుగుజాతి శ్రేయస్సుకోసం అహరహం శ్రమించారు. శ్రమిస్తున్నారు. నాడు ఎన్టీఆర్ ఆలోచన కాలే కడుపుకు ఇంత తిండి పెడితే, చంద్రబాబు విజన్ వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడింది. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలలో తెలుగుమూలాలున్న వ్యక్తులు ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారంటే అందుకు చంద్రబాబు కృషి ఎంతైనా ఉంది. పేదలు, బడుగు, బలహీన వర్గాలను రాజకీయ అధికారంలో భాగస్వామ్యులను చేసి వారికి నిజమైన సాధికారిత చేకూర్చింది తెలుగుదేశం పార్టీయే. పార్టీ మూల సిద్ధాంతంలోనే ఆ భావన ఇమిడివున్నది. దానికి ఏమాత్రం విఘాతం కలగకుండా, మరింత మెరుగులు దిద్దుతూ చంద్రబాబు ఆయా వర్గాలకు పార్టీలో అగ్రస్థానం కల్పించారు. పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన పొలిట్ బ్యూరో ను గమనిస్తే ఈ విషయం అవగతం అవుతుంది. దేశంలో మరే ఇతర రాజకీయపార్టీలోనూ కానరాని సామాజిక న్యాయం ఒక్క తెలుగుదేశం లోనే అమలవుతోంది. నాడు ఎన్టీఆర్ అయినా, నేడు చంద్రబాబు అయినా ఏనాడూ అధికారం కోసం అర్రులు చాచలేదు. తెలుగు జాతి సముద్ధరణే వారి లక్ష్యంగా నిలిచింది.

LISTEN WATCH

**అభిప్రాయం**

కుప్పంలో అధికార పార్టీకి శృంగభంగం అయిందని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
| --- | --- | --- |
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : టిడిపి హయంలోనే సామాజిక న్యాయం అమలైందని భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




# వెంకన్న సన్నిధిలో బాదుడే బాదుడు

తిరుమల వెంకన్న భక్తులకుపాలక మండలి గట్టి షాక్ ఇచ్చింది. ఆధునీకరణ పనుల తర్వాత తెరుచుకున్న వసతి గృహాల అద్దె భారీగా పెంచేసింది. ఏసీ, గీజర్ వంటి సదుపాయాలు కల్పించి అద్దెలు పెంచేశారు. నారాయణగిరి వసతి గృహాలు 1,2,3లలో అద్దె రూ. 150 నుంచి రూ.1700 వరకు పెంచేశారు. నారాయణ వసతి గృహం 4లో రూ.750 నుంచి రూ. 1700లకు పెంచారు. సూట్ రూమ్‌కు రూ. 2200లు చేశారు. స్పెషల్ కాటేజిలో ఉన్న వసతి గృహాల అద్దెను రూ.750 నుంచి రూ.2800లుగా పెంచారు.భక్తుల గదుల అద్దెలతో పాటు డిపాజిట్‌ను అంతే మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. గదిని రూ.1700లకు తీసుకుంటే డిపాజిట్ రూ.3400లు చెల్లించాల్సి ఉంటుంది. వసతి గృహాల అద్దెలను భారీగా పెంచడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రీయం పేజీ 7



జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు

ప్రజావాణి పేజీ 9



వైసిపి తుడిచి పెట్టుకుని పోతుంది: సుధాకర్ రెడ్డి

చైతన్యరథం పేజీ 14



ఫాతిమా కాలేజ్ విద్యార్థులను ఆదుకున్నది టిడిపినే

ప్రత్యేకం పేజీలు 15,16



తెలుగుజాతికి స్వర్ణయుగం

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో విధ్వంసకర పాలన అందిస్తున్న వైసిపికి రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలి. టిడిపిని గెలిపించి, చంద్రబాబును రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలి.

- పి.జి.వి.ఆర్.నాయుడు, ఎమ్మెల్యే విశాఖ వెస్ట్



స్పందించండి

ఇదేం ఖర్మ

## వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ఇబ్బందులే

రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. నాతవరం మండలం చినగొలుగొండపేటలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను టిడిపి నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతుల్ని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వంతో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఇదేం న్యాయం

## జీఓ1ని నిరసిస్తూ టిడిపి నేతల నిరసన, అరెస్టు

రోడ్ షోలు, బహిరంగ సభలను నిర్వహించకుండా వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబరు 1ను ఉపసంహరించు కోవాలని టిడిపి శ్రేణులు నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి రామతీర్థం కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం పోలీసులు టిడిపి నేతలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కి తరలించారు.

ఆశాభావం

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం

గుమ్మలక్ష్మీపురం మండలం నొంద్రుకోన పంచాయతీ, కల్లటిలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ తోయక జగదీశ్వరి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానా లను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. జగన్ పాలన అధ్వానంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని ఆమె అన్నారు.



# సైకో పాలనను కొన్ని రోజులు భరించాలి

- తరువాత టీడీపీదే అధికారం
- టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు

భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ రెండో వార్డ్ సంగివలసలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్, టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ముఖ్యఅతిథిగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించి ఇంటింటి కి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సమస్యలపై ప్రజలకు భరోసా ఇచ్చి రానున్నది చంద్రన్న ప్రభుత్వమని ఈ సైకో పాలనని మరి కొద్దిరోజులు భరించవలసిన ఖర్మ మనకి తప్పదని కనుక రానున్న ఎన్నికలలో ఈ వైసీపీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పి ఒక్క ఛాన్స్ అని వచ్చిన వాడికి ఇదే ఆఖరి చాన్స్ అయ్యేలా చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత ప్రతి ఆంధ్రుడు పైన ఉందని అలా కాకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్కరు ప్రశాంతంగా బతకలేరని సామాన్యుల నుంచి ఉద్యోగస్తుల వరకు అందరినీ వంచించిన ఏకైక ప్రభుత్వం వైసిపి అని రాజబాబు పేర్కొన్నారు. రెండో వార్డు అధ్యక్షుడు బడి గంట నీలకంఠం, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఒకటో వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి నిలిచి ఉన్న మురుగు నీరు తొలగించాలి

భీమునిపట్నం జోనల్ ఆఫీస్ పరిధి, తగరపువలస దరి సంగివలస వద్ద ఉన్న కొండప్ప చెరువుకు ఆనుకొని ఉన్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుపై నెలల తరబడి నిలిచివున్న మురుగునీరు తరలించాలని టిడిపి విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. రోడ్డుపై నిలిచి ఉన్న మురుగునీటిలోనే రోజూ వేలాది మంది ప్రయాణం చేయాల్సి వస్తోందని వాపోయారు. తద్వారా రోగాల బారిన పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించు కోలేదన్నారు.

విజ్ఞప్తి

## అధికారులు తక్షణం స్పందించాలి

సత్వరమే జీవీఎంసీ అధికారులు రోడ్డుపై నిలిచి ఉన్న మురుగునీటిని తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడటానికి తాత్కాలిక పరిష్కారం కల్పించాలని, కాలువల్లో, రోడ్లపై నీరు నిలబడకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



LISTEN

వైసీపీ చీకటి జివో నెంబర్ 1 రద్దుచేయాలని, ఉత్తర ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు ఆధ్వర్యంలో వార్డు నెంబర్ 44, మహారాణి పార్లర్ వద్ద జరిగిన నిరసన.



## టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు దారుణం

కనీస పాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్ చీకటి జీవోలు తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని, నియంతలా వ్యవహరిస్తున్న జగనుకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని యలమంచిలి నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు పిలుపునిచ్చారు. చీమలపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. సీఎంగా జగన్ ఉండడం రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లే లేవని, అరాచక పాలన తప్ప ఏ వర్గానికి ఈ ప్రభుత్వం వల్ల ప్రయోజనం లేదని. ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమే అన్ని సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ మండల అధ్యక్షుడు జనప్రియ నరసింహారావు, మాజీ సర్పంచ్ మామిడి శివ అప్పారావు, ఉప సర్పంచ్ గుర్రాల శివ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మజ్జి అప్పలరాజు, బాబూజీ, నాగిరెడ్డి కళ్యాణ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

దివాలా తీసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోలేని పరిస్థితి.అర్హులైన పింఛన్‌లు తొలగించి. పింఛన్ పెంచామనడం దుర్మార్గం.
-తోట సీతారామలక్ష్మి, టిడిపి జిల్లా అధ్యక్షురాలు



సంక్షిప్తం

విమర్శ

## జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అంధకారం

మొగల్తూరు మండలం టౌన్‌లో గుబ్బల నాగరాజు అధ్యక్షతన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరు రామరాజు పాల్గొన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అంధకారం లోకి వెళ్ళిపోయిందని. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ఎద్దేవ చేశారు. జక్కం శ్రీమన్నారాయణ. కత్తిమండ ముత్యాలరావు. బస్వాని ఏడుకొండలు. పంపన శ్రీకృష్ణ భగవాన్. దొల్ల రత్నరాజు. తదితరులు పాల్గొన్నారు.

మోసం

## నవరత్నాల పేరుతో మభ్యపెడుతున్న జగన్: ఆరిమిల్లి

ఇరగవరం మండలం కాకిలేరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మూడు న్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నవరత్నాలు పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కాకిలేరు గ్రామంలోఎక్కడా అభివృద్ధి అనేది జరగలేదన్నారు.

నిరసన

## పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు అన్యాయం

రాష్ట్ర వ్యాప్తంగా పేదల రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్ల తొలగింపు వంటి కార్యక్రమాలతో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని మురమండలో ప్రత్తిపాటి రామారావు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గోరంట్ల, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ టిడిపి శ్రేణులతో కలిసి గ్రామంలో పర్యటించారు.

# జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధమైన ప్రజలు

-టిడిపి ఆదరణకు తట్టుకోలేకే విధ్వంసం
-ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జి బడేటి

జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండడంతో తట్టుకోలేక ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడిపి ఇంఛార్జి బడేటి చంటి ధ్వజమెత్తారు. జగన్ నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలోఏలూరు 12వ డివిజన్ దక్షిణపు వీధి గౌరీదేవీ గుడి వద్ద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏలూరు నియోజకవర్గం పరిశీలకులు కాశీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



LISTEN

ఏలూరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి చోడే వెంకటరత్నం, డివిజన్ ఇంఛార్జి అరుణ కుమారి, తవ్వా రాంప్రసాద్, కరణం గణేష్, అద్దేపల్లి వాసు, బాసర్ల కిషోర్, కళ్ళెం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ నిరంకుశ పాలనతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి: ఆదిరెడ్డి వాసు

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనతో రాష్ట్రాభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 21వ డివిజన్లో సల్లం శ్రీను ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరిగింది. ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశాడన్నారు.

జాప్యం

## టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాలి

పేదలకోసం టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించకుండా వైపీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు.వసతులు కల్పించకుండానే ఇళ్లను ప్రారంభించేస్తున్నారన్నారు.

హామీ మరచి

## వైసిపి ప్రభుత్వంలో బీసీలకు తీరని అన్యాయం

వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు తీరని అన్యాయం జరిగిందని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి ధ్వజమెత్తారు. అమలాపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్యక్షతన బీసీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, టిడిపి హయాంలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసిపి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 24 శాతానికి రిజర్వేషన్లు కుదించిందని ఆవేదన వ్యక్తం చేశారు.



LISTEN

అనపర్తి మండలం రామవరంలో నూతనంగా ఎన్నికైన ఎరుకల సంఘం కార్యవర్గాన్ని సత్కరిస్తున్న టిడిపి ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వంలో కార్మికులు రోడ్డున పడ్డారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదు. కార్మికులను ప్రభుత్వ పథకాలకు దూరం చేయడం అన్యాయం.

- బొండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

సంక్షిప్తం

ఆందోళన

### తెంపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో టిడిపి నేతలు స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జగ్గయ్యపేట పరిశీలకుడు దొంతు చిన్నా ఆధ్వర్యంలోని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలపై మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

ఆవేదన

### చంద్రబాబును నిలువరించే కుతంత్రాలు

ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష నేత చంద్రబాబును నిలువరించాలని సీఎం జగన్ చూస్తున్నారని టిడిపి తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా గంపల గూడెం మండలం కనుమూరు లోని జీసీ కాలనీలో ఆయన పర్యటించారు. స్థానిక జీసీ కాలనీవాసులు తమ సమస్యలను దేవదత్ దృష్టికి తీసుకొచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలన్నీ తీరుతాయని దేవదత్ హామీ ఇచ్చారు.

నిరసన

### పన్నుల భారంతో పేదల జీవితాలు అస్తవ్యస్తం

వైసిపి పాలనలో ప్రజలపై అధిక ధరలు, చెత్త పన్ను, ఇంటి పన్ను, భారం పడిందని పలువురు టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం మంగళగిరిలోని ఆరో వార్డు, ఎల్బీ నగర్‌లోని ఇప్పటం రోడ్డులో జరిగింది. ఇంటింటికీ వెళ్లి ప్రజల కష్టాలను, వారి అభిప్రాయాలను సేకరించారు. టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ఆరో వార్డు ప్రధాన కార్యదర్శి తాడిబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో మహిళలకు రక్షణ ఏదీ? 'మాటామంతీ'లో మహిళల ఆగ్రహం

మేల్కొలుపు

జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు మహిళలు మండిపడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాను సారం మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు చిలకలూరిపేట పట్టణంలోని 36వ వార్డు, పండరీపురం ఏడో లైన్‌లో శనివారం 'మాటా మంతీ' కార్య క్రమం జరిగింది. టిడిపి కౌన్సిలర్ రాయని హరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళల కష్టాలను చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ జగన్ పాలనలో మద్యం ఏరులై పారుతోందని, మద్యం కారణంగా ఆడవారిపై దాడులు పెరుగుతున్నాయన్నారు. జగన్ పాలన అంతానికి మహిళలంతా పిడికిలి బిగించి శపథం చేయాలని కోరారు. జగన్, ప్రజల బాగోగుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. పిడికిలి బిగించి మహిళలంతా 'మహిళల పంతం జగన్ పాలన అంతం' అంటూ పోరాడాలని చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు పిలుపునిచ్చారు.

పిలుపు

### చంద్రబాబు విజయానికి ప్రతిన

ఈ ప్రభుత్వ అసమర్థ పాలనలో మహిళలు అన్ని రకాలుగా ఇబ్బం దులు పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్ర బాబును ముఖ్యమంత్రిని చేయాలని, అందుకు కృషి చేయాలని వార్డు మహిళలంతా ప్రతిన చేశారు.



LISTEN

టిడిపి మహిళా నేతల ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో నిర్వహించిన 'మాటామంతీ' కార్యక్రమంలో స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నరసరావుపేటలోని 25వ వార్డులో పర్యటించి స్థానికుల సమస్యలు నమోదు చేసుకుంటున్న టిడిపి ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు

మండిపాటు

### వైసిపి అరాచక పాలనకు త్వరలోనే సమాధి

సీఎం జగన్ అరాచక పాలనకు త్వరలో సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి నరసరావు పేట నియోజకవర్గ ఇన్‌చార్జి చదల వాడ అరవిందబాబు పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డు పెద్ద చెరువులో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోడలకు పోస్టర్లు అంటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగు తున్న అరాచక పాలనకు స్వస్తిపలికి మంచి పాలన రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలను ఆదుకునే ప్రభుత్వం రావాలని ప్రజలు ఆకాం క్షిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీల వ్యతిరేక పాలన సాగుతుందని మండిపడ్డారు. బీసీలను అడుగడుగునా అణగదొక్కు తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాలిస్తున్నా రని పేర్కొన్నారు. బీసీ మంత్రులు కెబినెట్‌లో నోరు మెదపలేని పరిస్థితి దాపురించిందన్నారు.

చైతన్యరథం



ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబరు1 నల్ల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. టీడీపీ నాయకుల్ని భయపెట్టాలని జగన్ చూడటం అవివేకం. తక్షణం జీవో రద్దు చేయాలి.

- పనబాక లక్ష్మీ మాజీ కేంద్రమంత్రి

https://www.telugudesam.org/

పాలన అధ్వానం

మంచికార్యం

## కనిగిరిలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు అయిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కొండెపి ఎమ్మెల్యే డోల బాల బాలాంజనేయ స్వామి పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వంలో పేదల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు ప్రతి ఊరులో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చారని. జగన్ అధికారంలోకి వచ్చాక మూసివేసి పేదల కడుపుకొట్టారన్నారు.

తెలుసుకోండి

## ప్రజలను న్యాయస్థానాలే రక్షిస్తున్నాయి

న్యాయస్థానాలే ప్రజలను రక్షిస్తున్నాయని. పోలీస్ వ్యవస్థ ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న సంగతి మరచిపోవద్దని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. కందుకూరులో పోలీసులు అరెస్ట్ చేసిన ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్‌లకు సంఘీభావం తెలిపేందుకు వచ్చారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

విజ్ఞప్తి

## వచ్చేఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం బుసపాలెంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి నాగేశ్వరావు సూచనలమేరకు పార్టీ మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.




LISTEN

మార్కాపురంలోని 10వ వార్డులోని 41వ బూత్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు

పాలన అధ్వానం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుదామని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు. జలదంకి మండలం బ్రాహ్మణ కాక పంచాయతీలో చేపట్టిన ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా టీడీపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను వైసిపి ప్రభుత్వం కాలరాస్తూ అప్రజాస్వామిక విధానాలతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అన్ని వర్గాల ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసి వారి విధులకు ఆటంకం కలిగిస్తూ వారిని ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు వాడుకొంటూ ప్రతిపక్షాల గొంతు నొక్కడనికి ప్రయత్నిస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు ఇంటింటికి వెళుతుంటే ప్రజలు వారి బాధలు చెబుతున్న తీరు వర్ణనాతీతమని, ఇప్పటి వరకు 98 శాతం మంది ప్రజలు అమరావతి రాజధానిగా ఉండలనే తమ అభిప్రాయంగా చెబుతున్నారన్నారు. పెరిగిన ధరలు, ఇంటి పన్ను, చెత్త పన్నులతో ప్రజలపై పెనుభారం ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో అవసరం అని తెలిపారు. మన బిడ్డల బంగారు భవిష్యత్ టీడీపీతోనే సాధ్యమని బొల్లినేని పేర్కొన్నారు.

ఇది ఖాయం

## ప్రధాని, రాష్ట్రపతి దృష్టికి సమస్యలు

తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి టీడీపి తరపున పోరాడతామని, అవసరమైతే ప్రధాని, రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లి అండగా నిలుస్తామని బొల్లినేని భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు




LISTEN

దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలం నాయుడుపాలెం పంచాయతీ రావిపాడు, ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీల్లో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న నాయకులు

## అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారం

పెళ్లకూరు మండలం రావులపాడు, చింతపూడి పంచాయతీల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, క్లస్టర్ ఇంచార్జ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యుడు, సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరైనారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే తక్షణమే సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

సీఎం జగన్ అరాచక పాలన సాగిస్తున్నారు. ఈ పాలనకు ఓటుతో చరమగీతం పాడాలి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా చంద్రబాబుకు ఓటేయడానికి సిద్ధంగా ఉండాలి.
- జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ ప్రొద్దుటూరు ఇన్‌చార్జి



## సంక్షిప్తం

ఆగ్రహం

### డోన్‌లో దుకాణాల తొలగింపు దారుణం

డోన్ పట్టణంలోని గుజిరి ఏరియాలో, నంద్యాల రైల్వే గేట్ల దగ్గర బేతంచెర్ల సర్కిల్ వద్ద దుకాణాలు తొలగించిన వారిని ఆదుకోవాలని టీడీపీ డోన్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా షాపులు పెట్టుకుని జీవిస్తున్న 88 మంది చిరువ్యాపారుల ఉసురు తీస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పోరాటం

### రైల్వేకోడూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట పంచాయతీలో టీడీపీ నేతలు పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 9261292612 నెంబరుకు మిస్‌డ్ కాల్ ఇచ్చి టీడీపీకి మద్దతు పలకాలని కోరారు. టీడీపీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు.

ఉద్యమం

### ఆదోనిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం పెద్ద తుంబళంలో శనివారం టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లెలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ నేతలు

ఆవేదన

### మూడున్నరేళ్ల పాలనలో అన్నీ సమస్యలే

వైసీపీ ప్రభుత్వ మూడున్నరేళ్ల పాలనలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని టీడీపీ బద్వేలు పట్టణ అధ్యక్షుడు గుర్రం పాటి వెంగళరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేలు మున్సిపాలిటీ 10వ వార్డు రాధాకృష్ణనగర్‌లో శనివారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వెంగళరెడ్డి మాట్లాడుతూ వైసీపీ హామీలను నమ్మి ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చారని, వాటి అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్ని రకాల పన్నులతో వ్యాపారులను నట్టేట ముంచిన ప్రభుత్వమిది

**ఇదేం ఖర్మ మన వ్యాపారులకు కార్యక్రమంలో టీడీపీ డోన్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి**

వైసీపీ ప్రభుత్వం వచ్చాక మూడున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ బిల్లులు పెంచిందని, ట్రూ అప్ చార్జీల బాదుడుతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పవర్ హాలిడేస్ తప్పనిసరి చేసి వ్యాపారులను రోడ్డు పాలు చేశారని టీడీపీ డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. టీడీపీ డోన్ అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు, టీడీపీ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడు రేగటి భీమారెడ్డి అధ్యక్షతన జరిగిన ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డోన్ పట్టణంలోని మాకం వీధిలో ఉన్న వ్యాపారుల వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, ద్రోహాలను తెలియజేశారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఉచితంగా అందే ఇసుకను రద్దుచేసి, సిమెంటు సిండికేట్‌తో 124 వ్యాపారాలను దెబ్బతీశారన్నారు. షాపుల కేటగిరీలను బట్టి నెలకు రూ.100 నుంచి రూ.15వేల వరకు పన్నును బాదుతున్నారని, బోర్డు సైజు రకాన్ని బట్టి పన్నులు విధించి జేబులు కొల్లగొడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయడానికి వ్యాపారులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అండగా

### వ్యాపారులకు భరోసా

సుబ్బారెడ్డి నేతృత్వంలోని టీడీపీ నాయకుల బృందం డోన్ ప్రాంతంలో పర్యటించి వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకుంది. టీడీపీ వచ్చాక అన్ని సమస్యలు తీరుతాయని, ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు.



LISTEN

ఇదేం ఖర్మ మన వ్యాపారులకు కార్యక్రమంలో భాగంగా డోన్‌లో పర్యటించి షాపుల్లో కరపత్రాలు అందిస్తున్న టీడీపీ నేతలు

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

చీకటి జీవో 1 పిన్నెల్లికి వర్తించదా?. వైసీపీ నేతల రోడ్ షోలకు, బహిరంగ సభలకు వర్తించని బులుగు జీవో, ప్రతిపక్షానికి మాత్రమే ఎలా వర్తిస్తుందో డిజిపి గారు సమాధానం చెప్పాలి.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

పెడన నియోజకవర్గంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు. పొలంలో పనిచేసే రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

నిరాశ

## జీతాలు, పెన్షన్ల కోసం ఎదురు చూపులు

ఈనెల జీతాలు, పెన్షన్లు కోసం ఎదురుచూపులు చూడాల్సి వస్తుందని టీడీపీ నాయకులు పి. ఎం. జె. బాబు విమర్శించారు. 7 వ తేదీ వచ్చినా ఇంకా ఉద్యోగుల, పెన్షనర్ల జీత భత్యాలు బ్యాంక్ లో క్రెడిట్ కాలేదని, జీతాలు సకాలంలో ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు ఎన్నాళ్లీ వేతన జీవులకు ఈ. వెతలు అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు టన్చన్ గా వచ్చేవి. వైకాపా ప్రభుత్వ పాలనలోనే ఈ గడ్డు పరిస్థితి దాపురించిందన్నారు.



నిరసన

## తుగ్లక్ పాలనను తరిమికొట్టండి: జితేంద్రగౌడు

రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగిస్తున్న జగన్‌ను రానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలని గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడు అన్నారు. గుత్తి మండల పరిధిలోని పెద్దోడ్డి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జితేంద్రగౌడు ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్ అరాచక పాలన చేస్తున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణ చూసి భయపడి ఆయన ప్రజల్లో తిరగకుండా చీకటి జివో తెచ్చాడన్నారు. జగన్ దుష్ట పాలనను రానున్న ఎన్నికల్లో తుద ముట్టించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

కానరాని అభివృద్ధి

## జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు

### అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు
### 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యాక్రమంలో బుచ్చయ్య చౌదరి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కడియం మండలం జేగురుపాడు గ్రామంలో ఉపసర్పంచ్ పాతూరి రాజేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఈ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యవసర వస్తువులకు ధరలు పెరిగి రెక్కలు వచ్చాయని సామాన్య మానవుడు బ్రతకడం భారంగా మారిందని అన్నారు. అలాగే టిడిపి హయాంలో ఇచ్చిన అనేక రకాల బిసి, ఎస్సీ, కాపు, ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ లోన్లు రద్దు చేశారని, నిత్యం పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు కూడా మూసి వేసారని మూడున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని వారు ధ్వజమెత్తారు. చంద్రబాబుకు వస్తున్న జనాధరణ చూసి జగన్ చీకటి జీవో తీసుకోచ్చారన్నారు. తీసుకొచ్చిన చీకటి జీవో కేవలం ప్రతిపక్షాలకే వర్తింపచేయడం దారుణమన్నారు. పోస్టింగ్‌ల కోసం పోలీసులు జగన్ జపం చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో రాబోయేది తెలుగుదేశం పార్టీ అని మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఈ జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలోకి కలిపేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండలం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, అన్నందేవుల చంటి, మార్గాన్ని సత్యనారాయణ, పితాని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్పందన

## 'ఇదేం ఖర్మ'కు విశేష స్పందన

పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండలంలోని లింగాపురం గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. టీడీపి తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కన్నెదార వసంతరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి: అస్మిత్‌రెడ్డి

రాబోయే ఎన్నికల్లో టిడిపిను గెలిపించాలంటే గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి వైసిపి ప్రభుత్వ విధానాలను ఎండ గట్టాలని పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దవడుగూరు పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో చర్చించారు. మండల వ్యాప్తంగా త్వరలో పర్యటనకు షెడ్యూలు సిద్ధం చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేయడంతోపాటు ప్రతి కార్యకర్తను కాపాడుకునేలా చూస్తామన్నారు. టిడిపి నాయకులు కొండూరు కేశవరెడ్డి, బాలిరెడ్డి, ఆవులాంపల్లి కేశవ రెడ్డి, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



LISTEN

పెద్దవడుగూరులో టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న జేసీ అస్మిత్‌రెడ్డి

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1909



ఆశాపూర్ణా దేవి, బెంగాలీ నవలా రచయిత్రి, కవయిత్రి, 1976 లో జ్ఞానపీఠ్, తరువాత పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.




చైతన్యరథం

ఆదివారం, 8 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



1989 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతి పక్షాలు నేషనల్ ఫ్రంట్‌గా ఏకతాటి మీదికి రావడంలో ఎన్‌టీఆర్ కీలకపాత్ర పోషించారు.


## ఎస్సీల సంక్షేమంపై ఎండకట్టిన హైకోర్టు

జగన్ సర్కార్ కు హైకోర్టు రోజూ చురకలు అంటిస్తూనే ఉంది. మొన్న సలహాదారుల నియామకంపై అక్షింతలు వేస్తే, నిన్న కాంట్రాక్టర్ల బకాయిలు, ఉద్యోగులకు వేతనాల చెల్లింపులో జాప్యం, ఎస్సీల సంక్షేమ నిధుల మళ్లింపుపై ఆగ్రహం వ్యక్తం చేయడమే గాక కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హెచ్చరించడం గమనించ దగ్గ విషయం. ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన నిధులను నవరత్నాలకు మళ్లించే అధికారం ఎక్కడుందని వైసిపి సర్కార్‌ను హైకోర్టు నిలదీసింది. ఈ వ్యవహారంపై 2019 లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయటం విశేషంగా చెప్పుకోవాలి. రాష్ట్ర బడ్జెట్లో రూ. 7వేల కోట్లు కేటాయిస్తే ఎస్సీల సంక్షేమానికి ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేయటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో ఎస్సీల సంక్షేమానికి తెగ ధారబోస్తున్నామన్న ప్రభుత్వం మాటలు బూటకమని తేలిపోయింది. పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు శిక్షణ ఇచ్చినందుకుగాను ఎస్సీ కార్పొరేషన్ బకాయిలు చెల్లించలేదని దాఖలైన పిటీషన్ పై విచారణ సందర్భంగా 2019 తర్వాత విద్యార్థులకు శిక్షణ ఎందుకు ఇవ్వడం లేదని, నిధులన్నీ నవరత్నాలకే మళ్లిస్తే ఎస్సీ ప్రజల అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని హైకోర్టు తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించడం వైసిపి ప్రభుత్వానికి హెచ్చరికగా భావించాలి. రాష్ట్రంలోని కార్పొరేషన్లన్నీ నామమాత్రంగా మారిపోయాయని, అందులోని ఉద్యోగులకు జీతాలు చెల్లించడం కూడా ప్రజా ధనాన్ని వృథా చేయటమేనన్న హైకోర్టు వ్యాఖ్యలు నిధులు దుర్వినియోగాన్ని ఎండగట్టింది.

## జీవో నంబర్- 1లో ఇంతటి పక్షపాతమా?

రోడ్ షోలు, సభల నిర్వహణకు సంబంధించి వైసీపీ సర్కార్ తీసుకువచ్చిన జీవో నెంబర్- 1 ను అధికార పక్షానికి ఏమాత్రం వర్తించపోవడం విచారకరం.. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పర్యటనలకు అడ్డంకులు కల్పిస్తున్న జీవోను అధికారపక్ష నేతలు ఖాతరు చేయడం లేదు. రాజమహేంద్రవరంలో సీఎం, విజయనగరం జిల్లాలో మంత్రి బొత్స, నందిగామలో ఒక నేత, త్రిపురాంతకం మండలంలో మంత్రి సురేష్ ర్యాలీకి ఆంక్షలు వర్తించకపోవడం వింతగా అనిపిస్తుంది.మంత్రి సురేష్ రోడ్డు మీదే ర్యాలీ నిర్వహించారు ఆయన వీరాభిమానులు ట్రాఫిక్ ను ఆపేసి మరి స్వాగతం పలికారు. వీటికి అనుమతి లేదని తెలిసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

## సైకో ఎవరు? జగన్ రెడ్డి నమూనా




అంచా అయ్యేశ్వరరావు

ఉన్మాదంతో వరుస హత్యలు చేసే వ్యక్తుల గురించి తరచుగా వార్తలు వస్తుంటాయి. వీరిని సీరియల్ కిల్లర్స్, సైకోలు అంటారు. ఈ ప్రవర్తన సహజ మానవ, సమాజ విలువలకు, తీరుకు విరుద్ధం. మనో వైజ్ఞాన శాస్త్రజ్ఞులు అటువంటి వ్యక్తులమీద లోతైన పరిశోధన చేసి అటువంటి ప్రధానమైన 10 లక్షణాలు కలిగినవారిని సైకోలని నిర్వచించారు. 'సైకోపత్' అనే ఆంగ్ల పదానికి సైకో అనేది కురచ పదం.

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని సైకో అని తరచుగా అంటున్నారు. ఇదేదో సరదాగా తాననట్లేదని, ఎంతో బాధతో, ఆవేదనతో జగన్ ఆలోచనలు, ప్రవర్తన, విధ్వంసక పరిపాలనా లక్షణాల ఆధారంగా ఆయనను సైకోగా వర్ణిస్తున్నానని చంద్రబాబు చెప్పారు. క్లుప్తంగా, అసహజంగా ప్రవర్తించేవారిని, హింసాత్మక ప్రవృత్తి కలిగినవారిని, సానుభూతి ఏమాత్రం లేనివారిని, పశ్చాత్తాప గుణం లేనివారిని, అహంకారపూరితులను సైకోలుగా నిర్ధారించారు.

ఈ నేపథ్యంలో ఈ నిర్వచనానికి జగన్ రెడ్డి ఎలా అర్హుడో విశ్లేషిద్దాం...

1. సైకోలకు మంచి, చెడుల మధ్య తేడా తెలియదు :

అమాయకులను హత్య చేయడం చెడ్డనే విచక్షణ సైకోలకు ఉండదు. వారి చర్యలన్నీ విధ్వంసపూరితం. ప్రజలకు మంచేదో, చెడేదో తెలియని జగన్ రెడ్డి ప్రజా వేదిక కూల్చివేతతో మొదలెట్టి పూర్తిగా రాష్ట్రాన్ని విధ్వంసం చేయటం ఈ విచక్షణా రాహిత్యానికి పరాకాష్ట. స్వప్రయోజాలకు, ప్రజాహితానికి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి.

2. సైకోలకు సానుభూతి, పశ్చాత్తాపం ఉండవు :

వారికి అమాయకులను చంపేశామన్న బాధ, సానుభూతి, పశ్చాత్తాపం ఉండవు. దళిత డాక్టర్ సుధాకర్ మరణం, దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్యానంతర హెూం డెలివరి వంటి దారుణ ఘటనలపైన జగన్ రెడ్డి ఇంతవరకు సానుభూతికానీ, పశ్చాత్తాపాన్నిగానీ వ్యక్తపరచలేదు. ఇలాంటి ఘటనలెన్నో... కందుకూరులో 8 మంది చనిపోయిన తరువాత ప్రధానమంత్రి మోడీ సంతాపం తెలిపేదాక ఈ ముఖ్యమంత్రి స్పందించలేదు. తాను సీఎం కాకుండా అడ్డుపడ్డాడని మాజీ ముఖ్యమంత్రి కొణజేటి రోశయ్యగారి వర్ధంతి, జయంతిల సందర్భాన కూడా స్పందించడు. సౌమ్యుడు, సొంత బాబాయి వివేకానంద రెడ్డి తన వారి గొడ్డలి వేటుకే బలైతే విచారం, సంతాపం లేదు. పైగా హంతకులకు అండగా జగన్.

(తరువాయి సంచికలో కొనసాగింపు)

WATCH LISTEN

# ప్రజావాణి



వైసిపి ప్రభుత్వంలో నిత్యావసరాల ధరలు, పన్నులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉపాధి కోసం నానా కష్టాలు పడుతున్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు టీడీపీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుంది.

- తంగిరాల సౌమ్య మాజీ ఎమ్మెల్యే



## ఏమన్నారంటే



### దళిత, గిరిజనులను నట్టేట ముంచిన జగన్: ఆనందబాబు

దళిత, గిరిజన ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్, తన చేతగాని పాలనతో ఆయా వర్గాలనే నట్టేట ముంచాడని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విమర్శించారు. ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లిస్తూ, వారి గొంతు కోస్తున్నాడని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి వినియోగించాల్సిన నిధుల్ని దారిమళ్లించే అధికారం, హక్కు మీకు ఎవరిచ్చారన్న హైకోర్టు వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి తల ఎక్కడ పెట్టుకుంటాడని ధ్వజమెత్తారు. దళితుల సంక్షేమానికి జగన్ రూపాయి ఖర్చుచేయలేదన్న వచ్చినిజం న్యాయస్థానం సాక్షిగా బట్టబయలైందన్నారు. హైకోర్ట్ వ్యాఖ్యలపై దళిత, గిరిజన మంత్రులు ఏం సమాధానం చెబుతారని మండిపడ్డారు.



### పేదల బియ్యంతో కోట్లు కొట్టేసిన జగన్: నిమ్మల

పేదలబియ్యాన్ని విదేశాలకు తరలించి, రూ.6వేలకోట్లు జగన్ కొట్టేశారని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ పాలన ఆసాంతం మోసకారీ సంక్షేమం, కోతలు, రద్దులమయమే అన్నారు. 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ప్రజలముందుకెళ్లిన మాకు జగన్ సాగిస్తున్న రేషన్ బియ్యం దోపిడీ గుట్టుమట్లు తెలిశాయన్నారు. ఒకవైపు పేదలబియ్యాన్ని బొక్కేస్తున్న జగన్, అర్థం పర్థంలేని నిబంధనలతో అర్హులైన పేదల రేషన్ కార్డుల్ని తొలగిస్తూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. పేదలకు దక్కాల్సిన 5నెలల బియ్యం ఎటుపోయాయో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### విశాఖలో వైసిపి భారీగా భూ దోపిడీ: అయ్యన్నపాత్రుడు

విశాఖలో వైసీపీ భారీగా భూ దోపిడీకి పాల్పడుతోందని టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. రూ.45 వేల కోట్ల ప్రైవేట్ భూములను ఏ2 విజయసాయి దోచుకున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తులు, బ్రాంది షాపులను తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ అని అయ్యన్న విమర్శించారు. విశాఖ నుంచి ఐటీ కంపెనీలు తరలిపోతున్నాయన్నారు. విద్యా, వైద్య రంగం మరింత అభివృద్ధి జరగాలన్నారు. రివర్స్ టెండరింగ్ అన్నారని.. ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల నుంచి వైసీపీ నేతలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమ మైనింగ్‌ను ఆపాలని అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు.



### వైసిపి తుడిచి పెట్టుకుని పోతుంది: సుధాకర్ రెడ్డి

కుప్పంలో చంద్రబాబు పర్యటనకు అడ్డంకులు కల్పించి అభాసు పాలైన వైకాపా వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తుడిచి పెట్టుకుని పోతుందని టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ ఐ సుధాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా బాబు పర్యటన విజయవంతం అయ్యిందన్నారు. సీఎం జగన్ చీకటి చట్టం తెచ్చి, పోలీసుల ద్వారా ప్రచార వాహనం స్వాధీనం చేసుకున్నా, మైకులు కట్ చేసినా ప్రజలు బాబుకు బ్రహ్మ రథం పట్టారని చెప్పారు. జిల్లాలో 1983, 1994 ఎన్నికల ఫలితాలు 2024 ఎన్నికల్లో పునరావృతం అవుతాయని చెప్పారు. ఆ రెండు ఎన్నికల్లోనూ జిల్లాలో అప్పటిలో ఉన్న 15 నియోజక వర్గాలలో 14 టీడిపికి వచ్చాయని తెలిపారు.

## ఇదేం ఖర్మ



LISTEN

గుంతలకు లెక్కే లేదు మరమ్మతుల ఊసే లేదు అడుగడుగునా గుంతలతో కనిపిస్తున్న ఈ రహదారి అన్నమయ్య జిల్లాలోనిది.



LISTEN

తీర గ్రామాలు గుల్లవుతున్నాయి. ఇసుక మాఫీయా రెచ్చిపోతుంది. అక్రమ తవ్వకాలు సాగిస్తోంది. పర్యావరణ నిబంధనలను భేఖాతర్ చేస్తోంది.

# బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం

## కార్డుదారుల్లో ఆందోళన




పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారిపడు తున్నాయి. అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ దందా యథేచ్ఛగా కొనసా గుతోందన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా రేషన్ డీలర్లే లబ్ధిదారులకు కేజీకి ఎనిమిదో, పదో ఇచ్చి బియ్యాన్ని హస్తగతం చేసు కుంటున్నారు. పేదల నుంచి సేకరిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని దళారులు రైసు మిల్లులకు, పౌల్ట్రి వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ దందా నిత్యకృత్యంగా మారింది. మరో వైపు ప్రభుత్వమే రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటుందని బహిరంగ రహస్యం. అంతేకాకుండా కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుందని ప్రజల అభిప్రాయం. కొన్నిచోట్ల రెండో విడత ఇచ్చే బియ్యం ఇవ్వడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. స్థానిక నేతల అండదండలతో రేషన్ బియ్యమే కాకుండా రేషన్ అందించే వాహనాలను సైతం తమ సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. కార్డుదారులు 'ఇదేం ఖర్మ' అని అనుకుంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

## పర్యాటకం.. సంస్కృతి

వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హొటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.



# అరకు పర్యాటక కేంద్రం ప్రకృతి గీసిన అందం



ఆంధ్ర ఊటీ అరకులోయ అంటే ప్రకృతి అందాలకు నెలవు. శీతాకాలం వచ్చిందంటే చాలు. అందమైన ప్రకృతి సుందర దృశ్యాలు కనువిందు చేస్తుంటాయి. ప్రకృతి సోయగాలు మరింత పులకిస్తూ పర్యాటకలను ఆకర్షిస్తుంటాయి. విశాఖపట్నానికి 116 కి.మీ.ల దూరంలో, సముద్రమట్టానికి సుమారు 2500 అడుగుల ఎత్తులో ఉన్న అరకు లోయ ఆహ్లాదకరమైన వాతావరణముతో, సహజ ప్రకృతి సౌందర్యముతో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. విశాఖపట్నం నుండి అరకు వెళ్ళటానికి  రోడ్డు, రైలు మార్గాలు రెండూ ఉన్నాయి. ఈశాన్య రైల్వే లైను కొత్తవలస-కిరండల్ లో అరకు, అరకు లోయ రెండు స్టేషనులు వస్తాయి. అన్ని ప్రకృతి అందాలు చూడాలంటే వెళ్లేటప్పుడు రైలు వచ్చేటప్పుడు బస్ ప్రయాణం మంచిది. రైలు వైజాగ్ లో ఉదయం కిరండొల్ వెళ్లే పాసింజర్ ఎక్కాలి.అది విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుండి ఉదయం 6:50కు బయలుదేరి అలా కొండలు, గుహలు, లోయలు గుహలు దాటుకుంటూ సుమారు 4 గంటలు ప్రయాణం చేసి 10:40 గంటలకు అరకు చేరుకుంటుంది. ఆ ప్రయాణపు అనుభూతి అనుభవించాలే గాని మాటల్లో చెప్పలేము. ప్రయాణంలో "సిమిలిగుడ" అనే స్టేషన్ వస్తుంది, అది భారతదేశంలో అతి ఎత్తులో వున్న బ్రాడ్గేజ్ స్టేషన్ అంటారు. తిరుగు ప్రయాణంలో అరకు నుండి విశాఖపట్టణం వచ్చే రోడ్డు మార్గంలో ఇరువైపులా దట్టమైన అడవులు ఉండే ఘాట్ రోడ్. ఆసక్తికరముగా ఆహ్లాదకరముగా ఉంటుంది. దారిలో అనంతగిరి కొండలలో కాఫీ తోటలు ఉన్నాయి. 29 కి.మీ. దూరములో ఉన్న బొర్రా గుహలు ఒక పర్యాటక ఆకర్షణ. ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన కటిక జల పాతం, చాపరాయి జలపాతం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. సంవత్సరంలో  ఏ సమయంలోనైనా, ఏ ఋతువులోనైనా అరకు వెళ్ళవచ్చు. వేసవిలో వెళ్తే వెచ్చదనం నుండి తప్పించుకోవచ్చు, శీతాకాలం ఐతే అందమైన ప్రకృతి. ఆకు పచ్చని కొండలు, ఎక్కడ చూసినా విరబూసిన అవిసె పూల తోటలతో పసుపు రంగు పులుముకున్నట్టుండే లోయల మధ్య మైదాన ప్రాంతం, నేలను ముద్దాడే మంచు మేఘాలు మనసుకు, శరీరానికి ఎంతో ఆహ్లాదం కలిగిస్తాయి. అరకులో బస చేయుటానికి అన్ని తరగతుల వారికి అనువైన వసతి దొరుకుతుంది. 400 నుండి 2500 రూపాయల వరకు అద్దెతో రూములు లభ్యమౌతాయి. అరకు చుట్టుపక్క అందాలు చూడాలంటే అక్కడ టాక్సీ లు, మినీ వేన్ లు లభ్యమౌతాయి. గైడ్ సౌకర్యం కూడా దొరుకుతుంది. అరకు సమీపంలో  బైడ గ్రామంలో కొండపై చెక్క కొయ్యతో చేసిన 'జంగిల్ బెల్స్' కాటేజిల్లో బస చేసినట్లయితే అడవిలో ట్రెక్కింగ్ చేయవచ్చు, పక్షులను తిలకించవచ్చు, గిరిజన సాంప్రదాయ నృత్యాలను వీక్షించవచ్చు.

కళలు



## ఆ మూండింటి సమన్వయమే 'భరతనాట్యం'

భరతనాట్యం అనేది తమిళనాడులో బహుళ ప్రాచుర్యం పొందిన నృత్యం. భరతముని రచించిన నాట్యశాస్త్రం కాబట్టి దీన్ని భరతనాట్యం అంటారు. 'భ' అంటే భావం. 'ర' అంటే రాగం. 'త' అంటే తాళం. ఈ మూడింటి సమన్వయమే భరతనాట్యం. దీనిని అలరింపు, వర్ణం, పదం, తిల్లాన వంటి అంశాలతో దేవాలయంలో ఎక్కువగా ప్రదర్శించేవారు. జయదేవుని అష్టపదులు, క్షేత్రయ్య పదాలు, క్రుతులు, కీర్తనలు, జావళీలు, తిల్లానాలు భరతనాట్య అభినయంలో తలమానికలు. భరతనాట్యంలో ప్రసిద్ధి చెందిన కళాకారులు రుక్మిణీ అరండేల్, బాలసరస్వతి, వైజయంతీమాల, యామినీ క్రిష్ణమూర్తి, మ్రుణాళిని సారాబయి, పద్మా సుబ్రహ్మణ్యం, కమలా లక్ష్మణ్ మొదలైన వారందరూ భరతనాట్యంతో అందరిని అలరించారు.




## కొండపల్లి బొమ్మ తయారీ విధానం

కొండపల్లి బొమ్మలు పర్యావరణ అనుకూలమైనవి మరియు భిన్నంగా ఉంటాయి. 'తెల్ల పోనికి' అని పిలువబడే సాఫ్ట్‌వుడ్‌తో తయారు చేయబడిన కొండపల్లి బొమ్మలు వాటి సృష్టిలో రంపపు పొట్టు, చింతపండు గింజల పొడి, ఎనామిల్ రంగుళ్ళు మరియు వాటర్ కలర్‌ను ఉపయోగిస్తారు. చెక్క నుండి బొమ్మను చెక్కినప్పుడు, అది చింతపండు, చెక్క మరియు రంపపు పొట్టుతో చేసిన పేస్ట్‌తో మరింత ఆకృతిలో ఉంటుంది. మొత్తం ప్రక్రియ తర్వాత, బొమ్మపై 'సుద్ద' (తెల్లని సున్నం) పూయాలి మరియు ఆ తర్వాత, అది ఆరబెట్టడానికి ఒకటి లేదా రెండు రోజులు పడుతుంది. బొమ్మల తయారీకి కలప మొదట ఆరిపోవడానికి కనీసం 2 నెలలు పడుతుందట. ఇది అంత ఈజీ కాదు. వాతావరణం అనుకూలించాలి. పొడి వాతావరణం కూడా కావాలి. తర్వాత సొంతంగా బొమ్మలు డిజైన్ చేసి చేతితో తయారు చేసి, వైట్‌వాషింగ్, పాలిషింగ్ చేసి పెయింటర్లకు అందజేస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కన్నడ భాషకు ఎప్పటికీ ముప్పు లేదు. అంతటి శక్తి ఎవరికీ లేదు. ఎప్పటికీ రాదు. పాలనలో అన్ని రంగాల్లో కన్నడను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం.

-బసవరాజ్ బొమ్మై, కర్ణాటక ముఖ్యమంత్రి





# అండమాన్-నికోబార్ దీవుల్లో వ్యూహాత్మక ఎయిర్‌ఫీల్డ్ విస్తరణ

అండమాన్, నికోబార్ దీవుల్లో నౌకాదళానికి చెందిన వ్యూహాత్మక ఎయిర్‌ఫీల్డ్ ఐఎన్ఎస్ బాజ్ విస్తరణ ప్రాజెక్టును రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. గ్రేట్ నికోబార్ ఐలాండ్‌లోని క్యాంప్‌బెల్ బే వద్ద ఉన్న ఐఎన్ఎస్ బాజ్ భారత సాయుధ దళాల ఉమ్మడి సేవల అండమాన్-నికోబార్ కమాండ్ కింద ఉంది. ఇది మలక్కా జలసంధిని విస్తరిస్తుంది. ఇది చైనీస్ నౌకలు వెళ్ళే సముద్రమార్గం. ఎయిర్‌ఫీల్డ్ ఇండోనేషియా నుంచి కేవలం 145 కిలోమీటర్ల దూరంలో ఉంది. గ్రేట్ నికోబార్, ఇండోనేషియా ద్వీపం సుమత్రా మధ్య సిక్స్ డిగ్రీ ఛానల్‌ను విస్తరిస్తోంది. గత ఏడాది మార్చిలో ఐఎన్ఎస్ బాజ్ వద్ద సీ-130జే అనే ప్రత్యేక ఆపరేషన్ విమానాన్ని ల్యాండ్ చేసింది. చిన్న రన్‌వేల నుంచి విమానం ల్యాండింగ్, టేకాఫ్ చేయగలదు. బోయింగ్ పీ-81 వంటి సముద్ర నిఘా విమానాలు, డ్రోన్‌లను కూడా ఆపరేట్ చేయడానికి ఐఎన్ఎస్ బాజ్ వద్ద రన్‌వే విస్తరిస్తున్నారు. 2012లో ఐఎన్ఎస్ బాజ్ ప్రారంభించారు. చిన్న విమానాలు అక్కడ నుంచి పనిచేయగలవు. రాజ్‌నాథ్ సింగ్‌కు నికోబార్ దీవుల భూభాగం గురించి బాగా తెలుసు. అనంతరం ఆయన దేశంలోని దక్షిణాదిన ఉన్న ఇందిరా పాయింట్‌ను సందర్శించారు. అండమాన్- నికోబార్ కమాండ్ (ఏఎన్‌సీ) కార్యాచరణ సన్నద్ధతను సమీక్షించడానికి మంత్రి గురువారం పోర్ట్ బ్లెయిర్‌కు వచ్చారు. అధికారులు, జవాన్లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, చైనాతో సరిహద్దు ప్రతిష్టంభన గురించి రాజ్‌నాథ్ మాట్లాడారు.

ఆరోపణలు

## పంజాబ్ ఉద్యాన శాఖ మంత్రి ఫౌజా సింగ్ రాజీనామా

పంజాబ్ ఉద్యానవన శాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారీ శనివారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సీఎం భగవంత్ మాన్‌కు సమర్పించారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలే ఈ రాజీనామాకు దారితీశాయి. రాజీనామాను ముఖ్యమంత్రి ఆమోదించారు. వ్యక్తిగత కారణాలే తన రాజీనామాకు కారణమని సరారీ పేర్కొన్నారు.



ఇదో మార్గం

## టిఎంసి ఆదాయం ఎలక్టోరల్ బాండ్ల పుణ్యమే!

2021-22లో తృణమూల్ కాంగ్రెస్ ఆదాయంలో 96 శాతానికి పైగా ఎలక్టోరల్ బాండ్ల నుంచి వచ్చినట్లు పార్టీ వార్షిక ఆడిట్ నివేదిక పేర్కొంది. బాండ్ల ద్వారా ఆదాయం రూ.42 కోట్ల నుంచి పెరిగింది. 2021-22లో రూ. 528.14 కోట్లు ఆదాయం సమకూరింది. ఎలక్టోరల్ బాండ్ పార్టీలకు విరాళాల సాధనం.



అక్రమం

## రూ.155 కోట్ల హెరాయిన్ పట్టివేత

పంజాబ్ పోలీసులు, బీఎస్ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో అంతర్జాతీయ మార్కెట్‌లో 155 కోట్ల రూపాయల విలువైన 31 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిషిద్ధ వస్తువుల స్మగ్లింగ్‌లో పాల్గొన్న ఇద్దరు డ్రగ్స్ కార్టెల్ కింగ్‌పిన్‌లను కూడా పోలీసులు పట్టుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. రికవరీతో పాటు నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

అవినీతి

## ఎపిపిఎస్‌సి ఉద్యోగాల కుంభకోణంపై మరో ఎఫ్ఐఆర్




అరుణాచల్ ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఉద్యోగాల కోసం నగదు కుంభకోణంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) మరో ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందని సీబీఐ పేర్కొంది. ఈ కేసును అధికారికంగా స్వీకరిస్తామని సీనియర్ పోలీసు అధికారి ఒకరు శనివారం తెలిపారు. 2014 నుంచి ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన అన్ని అవకతవకలపై సీబీఐ శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ సెల్ (ఎస్ఐసీ) ఎస్పీ అనంత్ మిట్టల్ తెలిపారు. ఎస్ఐసీ ఈ కేసును దర్యాప్తు చేసింది. 39 మంది ప్రభుత్వ అధికారులతో సహా 46 మందిని అరెస్టు చేసింది.

నేరమే!

## ఎయిర్ ఇండియా 'యూరినేట్' నిందితుడు అరెస్టు

న్యూయార్క్ నుంచి ఢిల్లీ వెళ్లే ఎయిర్ ఇండియా విమానంలో ఓ మహిళపై మూత్ర విసర్జన చేసిన శంకర్ మిశ్రా అరెస్టును బెంగళూరు పోలీసులు శనివారం ధ్రువీకరించారు. శుక్రవారం ఉద్యోగం నుంచి తొలగించే వరకు అమెరికా ఆర్థిక సేవల సంస్థ వెల్స్ ఫార్గోలో అత్యున్నత పదవిలో ఉన్న నిందితుడు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసినప్పటి నుంచి బెంగళూరులో తలదాచుకున్నాడు. 'అతణ్ణి పట్టుకోవడంలో మేము ఢిల్లీ పోలీసులకు సహాయం చేశామని ఒక ఉన్నత పోలీసు అధికారి పీటీఐకి చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

నన్ను చాలా ఇబ్బంది పెట్టిన రాజకీయ వ్యాఖ్యలు ఇక నుంచి చేయను. కొన్ని అలవాట్లను మార్చుకోవడం చాలా కష్టం. నా మిత్రుడు, సీనియర్ సభ్యుడు కెవిన్ మెక్‌కార్తీ స్పీకర్ కావాలి.
- ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుడు





LISTEN

ఈ అవార్డు అమెరికా పౌరులు తమ దేశం కోసం లేదా వారి తోటి పౌరుల కోసం ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమాలు చేసిన వారికి గుర్తింపుగా ఈ అవార్డు నిలుస్తుందని బైడెన్ తెలిపారు.

# క్యాపిటల్ తిరుగుబాటు

## ప్రజాస్వామ్యంపై దాడి: బైడెన్

రెండేళ్ల క్రితం జనవరి 6న అమెరికా క్యాపిటల్‌లో జరిగిన తిరుగుబాటు దేశ ప్రజాస్వామ్యంపై దాడిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభివర్ణించారు. అయితే 'ప్రజలమైన మనమే విజయం సాధించా'మని ఆయన అన్నారు. ఇటువంటి తిరుగుబాటు అంతర్యుద్ధ సమయంలో కూడా అమెరికా చరిత్రలో ఎన్నడూ జరగలేదని వ్యాఖ్యానించారు. హింసాత్మక గుంపు దూసుకొచ్చి చట్టాన్ని అమలు చేసే అధికారులపై దాడి చేసిన ఘటన గురించి ఆయన గుర్తుచేసుకున్నారు. క్యాపిటల్‌పై హింసాత్మక దాడి జరిగిన రెండేళ్ల తరువాత, డోనాల్డ్ ట్రంప్ మద్దతుదారుల గుంపుపై పోరాడిన పోలీసులను గౌరవించడంతో రాజకీయ హింసకు అమెరికాలో స్థానం లేదని అధ్యక్షుడు బైడెన్ అన్నారు. 2020 ఎన్నికలు మోసపూరితమైనవని ట్రంప్ చేసిన తప్పుడు వాదనను ఇప్పటికీ సమర్థిస్తున్న కొంతమందితో సహా స్పీకర్ ఎన్నికను పదేపదే అడ్డుకుంటూ ప్రతినిధుల సభ నిస్సందేహంగా నిర్వహించింది. తిరుగుబాటును ప్రేరేపించినందుకు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రతినిధుల సభ అభియోగాలు మోపింది. అది అతని అభిశంసనకు దారితీసింది. రెండేళ్ల క్రితం జనవరి 6న మన ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందని బైడెన్ అన్నారు. బైడెన్ తన అధ్యక్ష పదవిలో మొదటిసారిగా దేశంలోని అత్యున్నత పౌర గౌరవాల్లో ఒకటైన ప్రెసిడెన్షియల్ సిటిజన్స్ మెడల్‌ను ప్రదానం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుగుబాటుదారులు చట్టాన్ని అమలు చేసే అధికారులపై దాడి చేయడం, పవిత్ర మందిరాలను ధ్వంసం చేయడమే కాకుండా, ప్రజల అభీష్టాన్నిపారదోలడానికి, శాంతియుతంగా అధికార మార్పిడిని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించినందుకు ఎన్నికైన అధికారులను కూడా వేటాడారు. ఇవన్నీ, 2020 ఎన్నికల గురించి అబద్ధాల ద్వారా ఆజ్యం పోశాయని అన్నారు.

కాల్పులు

### కాల్పుల విరమణ ప్రకటించినా ఆగని కాల్పులు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఏకపక్షంగా 36 గంటల పాటు దాడిని ఆపమని తన బలగాలను ఆదేశించినప్పటికీ, శుక్రవారం తూర్పు ఉక్రెయిన్‌లోని నగరాల్లో ఫిరంగి మోతలు వినిపించాయి. కాల్పుల విరమణపు పాటించాలని పుతిన్ ఆదేశించారు.



### ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనే భారత్, అమెరికా లక్ష్యం

ఉక్రెయిన్‌లో శాశ్వతమైన శాంతిని నెలకొల్పడం చాలా అవసరమని భారతదేశం అమెరికా అంగీకరించాయని అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలనా విభాగం తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ కూడా ఉక్రెయిన్‌లో వివాదంపై భారతదేశం సహా దాని మిత్రదేశాలు, భాగస్వాములతో తమ దేశం చాలా సన్నిహితంగా వ్యవహరిస్తోందని, రష్యాను అదుపులో ఉంచుకోవాల్సిన అవసరాన్ని అంతర్జాతీయ సమాజం గట్టిగా గుర్తిస్తోందని అన్నారు.

### అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ

రిపబ్లికన్ కెవిన్ మెక్‌కార్తీ శనివారం యుఎస్ ప్రతినిధుల సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. గత కొద్ది రోజులుగా స్పీకర్ ఎన్నికపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడినట్లయింది. నవంబర్ 8 మధ్యంతర ఎన్నికల తర్వాత హౌస్‌లో మెజారిటీని కోల్పోయిన డెమొక్రాటిక్ పార్టీకి చెందిన 82 ఏళ్ల నాన్సీ పెలోసీ స్థానంలో 57 ఏళ్ల మెక్‌కార్తీ ఉన్నారు. అర్ధరాత్రి దాటిన 15వ రౌండ్ ఓట్లలో మెక్‌కార్తీ 52 ఏళ్ల హకీమ్ సెకౌ జెఫ్రీస్‌ను 216-212 ఓట్ల తేడాతో ఓడించారు.



అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రిగా భారతీయ సంతతికి చెందదిన రిచర్డ్ వర్మను అధ్యక్షుడు జో బైడెన్ నియమించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నత దౌత్య స్థానానికి డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా లాయర్ దౌత్యవేత్త రిచర్డ్ వర్మ నామినేట్ చేయడాన్ని భారతీయ-అమెరికన్ బాడీ స్వాగతించింది. డిసెంబరులో వైట్ హౌస్ ఒక ప్రకటనలో ప్రకటించారు.

లక్ష్యం

### అమెరికా శాస్త్రవేత్తలే లక్ష్యంగా రష్యన్ హ్యాకర్లు

అమెరికాకు చెందిన ఆరుగురు అణు శాస్త్రవేత్తలను రష్యన్ హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. ఐదుగురు సైబర్ సెక్యూరిటీ నిపుణులు సమీక్షించిన ఇంటర్నెట్ రికార్డుల ప్రకారం, కోల్డ్ రివర్ అనే రష్యన్ హ్యాకింగ్ బృందం గత వేసవిలో యునైటెడ్ స్టేట్స్‌లోని మూడు అణు పరిశోధనా ప్రయోగశాలలను లక్ష్యంగా చేసుకుంది. ఇంటర్నెట్ రికార్డుల ప్రకారం, హ్యాకర్లు ప్రతి సంస్థకు నకిలీ లాగిన్ పేజీలను సృష్టించడం, వారి పాస్‌వర్డ్‌లను బహిర్గతం అణు శాస్త్రవేత్తలకు ఇమెయిల్ పంపేందుకు ప్రయత్నించారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



"నటీనటులుగా ప్రేక్షకులందరూ మమ్మల్ని ఎప్పుడూ ప్రేమిస్తూనే ఉండాలనుకోకూడదని తెలిసొచ్చింది. సమాజంలో ప్రేమ, ద్వేషం అనేవి సర్వసాధారణం. అందరికీ నేను నచ్చుతానని అనుకోను."

– రష్మిక, నటి



**12** ▸ బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి' చిత్రం ఈ నెల 12న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది.



## మహేష్ సినిమా నుంచి తప్పుకున్న శ్రీలీల

ప్రస్తుతం టాలీవుడ్‌లో సెన్సేషనల్ క్రియేట్ చేస్తోన్న ముద్దుగుమ్మ శ్రీలీల. తొలి సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. రెండో సినిమా 'ధమాకా' విజయంతో మంచి జోరుమీదుంది. అయితే మహేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలోని తెరకెక్కుతోన్న సినిమాలో శ్రీలీలను సెకండ్ హీరోయిన్‌గా ఎంపిక అయిందని మొన్నటి వరకు టాక్ ఉంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఇప్పుడు శ్రీలీల తప్పుకుందని ప్రచారం జరుగుతోంది. మహేష్ కెరీర్‌లో 28వ సినిమాగా వస్తోన్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా పూజాహెగ్డే నటిస్తుండగా ఆమె సిస్టర్‌గా శ్రీలీలను ఎపిక చేశారట. అయితే ఈ సినిమా షూటింగ్ ఆలస్యం అవుతూ వస్తోంది. దాంతో డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకుందని టాక్ వినిపిస్తోంది.





## సాంకేతికలోపంతో బాలకృష్ణ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి

బాలకృష్ణ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. ఒంగోలు నుండి హైదరాబాద్‌కు బయల్దేరిన విమానం కాసేపటికే లోపం ఉన్నట్లు పైలెట్ గుర్తించాడు. దాంతో తిరిగి మళ్లీ ఒంగోలులోనే ల్యాండింగ్ చేశాడు. ప్రస్తుతం టెక్నీషియన్స్ లోపాన్ని సవరించేపనిలో ఉన్నారు. బాలకృష్ణ తాజాచిత్రం 'వీర సింహారెడ్డి' ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న ఒంగోలులో జరిగింది. ఈ కార్యక్రమానికి బాలయ్య హెలికాప్టర్‌లో వచ్చారు. శుక్రవారం రాత్రి కూడా ఒంగోలులోనే ఉన్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ తిరుగు ప్రయాణం కాగా, హెలికాప్టర్‌లో సాంకేతికలోపం ఉన్నట్లు పైలెట్ గుర్తించాడు. దీంతో దాన్ని మళ్లీ ఒంగోలులో లాండ్ చేశారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి వన్డే మ్యాచ్ జనవరి 10న జరగనుంది.



## విజయవంతంగా రిషభ్ పంత్ మోకాలి లిగ్మెంట్ శస్త్రచికిత్స

గత డిసెంబర్ 30న ఢిల్లీ నుంచి డెహ్రాడూన్‌లోని రూర్కీకి వెళ్తుండగా టీమ్‌ఇండియా యువ బ్యాటర్ రిషభ్ పంత్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. "రిషభ్ పంత్ మోకాలి లిగ్మెంట్‌కు చేసిన శస్త్రచికిత్స విజయవంతమైంది. ప్రస్తుతం అతడు వైద్యుల అబ్జర్వేషన్‌లో ఉన్నాడు. బీసీసీఐ స్పోర్ట్స్ సైన్స్, మెడిసిన్ టీమ్ విభాగాధిపతి డాక్టర్ పార్దివాలా ఆధ్వర్యంలో పంత్ ఆరోగ్యపరిస్థితిని పరిశీలిస్తోంది" పీటీఐతో బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

### రేపటి మ్యాచ్‌లు

న్యూజిలాండ్ x పాకిస్థాన్
(మ.3.00 నుంచి)

## ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఆస్ట్రేలియా, భారత్

పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఎలాంటి ఫలితం లేకుండా డ్రాగా ముగిసింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పాకిస్థాన్ జట్టు స్వదేశంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ఈ మ్యాచ్ డ్రా కావడంతో కివీస్, పాక్ జట్లు డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి తప్పుకున్నాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ చేరే రేసులో ఆస్ట్రేలియా, భారత్ జట్లు ముందంజలో ఉన్నాయి. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తరువాత ఫైనల్ చేరే జట్లు ఏవో తేలిపోనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫిబ్రవరి 9 నుంచి మార్చి 22 వరకు టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ను భారత్ గెలిస్తే.. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ మ్యాచ్‌లో ఆసీస్‌ను కొడుతుంది. ఈ సిరీస్‌ను ఆసీస్ గెలిస్తే.. దక్షిణాఫ్రికా ఫైనల్ చేరుకుంటుంది. ఈ సిరీస్ 2-2తో సమం అయితే.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్యే జరగనుంది. 78.57 శాతంతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా.. 58.93 శాతంతో భారత్ రెండో స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 14 టెస్టులు ఆడగా, మరో 5 ఆడాల్సి ఉంది. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో సిడ్నీలో దక్షిణాఫ్రికాతో నాలుగు టెస్టుల సిరీస్‌ను ఆడాల్సి ఉంది. భారత్ 14 టెస్టులు ఆడగా.. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ఇంకా పెండింగ్‌లో ఉంది. మొదటి టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో భారత్‌పై కివీస విజయం సాధించి టోర్నీని గెలుచుకుంది.








> వైసిపి పాలనలో ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం. మత్స్యకారులకు ఇచ్చిన హామీలను జగన్ పూర్తిగా మర్చిపోయారు. హామీల అమలు కోసం ఆందోళనలు చేస్తున్న మత్స్యకారులను వైసిపి నేతలు వేధిస్తున్నారు.
>
> - సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

# ఉత్తరాంధ్రకు ఇచ్చిన హామీలు నెరవేర్చేదెన్నడు?

రాష్ట్ర విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని ఉత్తరాంధ్ర చర్చావేదిక ఆధ్వర్యంలో 'ఉత్తరాంధ్ర ప్రజలు ఏమి కోరుకుంటున్నారు' అనే అంశంపై జరిగిన సదస్సులో వక్తలు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజనకు ఉద్యమం జరుగుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ ఉత్తరాంధ్ర వెనుకుబాటు తనాన్ని ప్రముఖంగా ప్రస్తావించిందని, ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ఎంత వెనుకబడి ఉందో గణాంకాలతో సహా వివరించిందని వారు అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని, ప్రత్యేక ప్యాకేజీలు నిర్దిష్ట కేటాయింపులు చేస్తామని నమ్మబలికారని, రాష్ట్రం విడిపోయి ఇన్నాళ్లైన ఆ హామీలు నెరవేర్చలేదని వక్తలు ఆవేదన వెలిబుచ్చారు.






## ఫాతిమా కాలేజీ విద్యార్థులను ఆదుకున్నది టిడిపినే

తెలుగుదేశ ప్రభుత్వం ఫాతిమా కాలేజీ విద్యార్థులకు అన్యాయం చేసిందని మాట్లాడటం సిగ్గుగా అనిపించడం లేదా అంజద్ బాషా అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు ఎద్దేవా చేశారు. అధికారమదంతో అతను ఏమి మాట్లాడున్నాడో అతనికే తెలియడం లేదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని అన్నారు. ఫాతిమా కాలజీ విద్యార్థులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయే అని ఆయన అన్నారు.

2018 లో సీటు కోల్పోయిన విద్యార్థులకు మేలు చేకూరే విధంగా ప్రభుత్వం జి.ఓ ఇచ్చిన విషయం బాషా మర్చిపోయినట్టు ఉన్నాడని అన్నారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులను ఢిల్లీ తీసుకెళ్లి వారి సమస్యను కేంద్ర మంత్రికి వివరించానని ఆయన స్పష్టం చేశారు. 2018 లో సీటు కోల్పోయిన విద్యార్థులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు తీసుకు వెళ్లి సమస్యను వివరిస్తే, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని ఆదేశించారన్న విషయం గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో మంజూరైన ఫీజు రియంబర్స్‌మెంట్ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడున్నర ఏళ్ళకు జమ చేశామని గొప్పగా చెప్పుకుంటున్నారని అపహాస్యం చేశారు. మైనారిటీ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేసిన మంత్రి అంజద్ బాషా ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలను చెప్పాలని ఆయన కోరారు.

## సంక్షిప్తం

### హెచ్చరిక

చీకటి జీవోలతో పోలీసులను అడ్డం పెట్టుకుని చంద్రబాబునాయుడు, లోకేష్ పర్యటనలు అడ్డుకోలేరని టీడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎస్ఎం రాజు హెచ్చరించారు.

### వణుకు

చంద్రబాబు,లోకేష్ యాత్రలకు భయపడే చీకటి జీవో తెచ్చారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. లోకేష్ పాదయాత్ర అంటేనే జగన్ వణుకుతున్నారని ఆయన అన్నారు.

### పట్టివేత

విశాఖపట్నంలో అక్రమంగా తరలిస్తున్న కోటి రూపాయలు విలువైన బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. కలకత్తా నుంచి విశాఖకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు

## అభిమానం

టిడిపి పుట్టిందే హైదారబాద్‌లో ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా టీడిపికి పునర్ వైభవం తెస్తామని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు అన్నారు. ఖమ్మం సభలో తెలంగాణా ప్రజలు, టిడిపి పట్ల తమ అభిమానాన్ని చాటారని ఆయన అన్నారు. తెలంగాణాలో పార్టీని బలోపేతం చేయడానికి సభలు పెడుతున్నామని ఆయన తెలిపారు.



LISTEN

జీవో నెంబర్ 1 ఉపసంహరణ కోరుతూ లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు

బాదుడు

## వెంకన్న భక్తులపై బాదుడే బాదుడు: కళా వెంకట్రావు



తిరుమలలో వసతి గృహాల అద్దెలను భారీగా పెంచి భక్తులను ఇబ్బందులు పెడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు విమర్శించారు. లడ్డూ రేట్లు, బస్ ఛార్జీలు, ఇప్పుడు వసతి గృహాల అద్దెలను పెంచి వెంకన్నను భక్తులకు దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రూ.50 నుంచి రూ.200లు ఉండే అద్దెలను రూ.750 నుంచి రూ. 2300 లకు పెంచడం దారుణమన్నారు.


పునర్ వైభవం

## నిజామాబాద్‌లో సభ నిర్వహిస్తాం : కాసాని జ్ఞానేశ్వర్

తెలంగాణాలో తెలుగుదేశం పార్టీకి పునర్ వైభవం తెచ్చే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఖమ్మం సభ సక్సెస్ అయ్యిందని తెలంగాణా టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఈ నెలఖరున లేదా ఫిబ్రవరిలో నిజామాబాద్‌లో సభను నిర్వహిస్తామని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, ప్రజలు ఆదరణ కూడా లభిస్తుందని ఆయన అన్నారు.

# తెలుగుజాతికి స్వర్ణయుగం

# స్వయంపాలన శ్రీకారానికి నలభైయేళ్లు



1983వ సంవత్సరం జనవరి 9 వ తేదీ. తెలుగు ఆత్మగౌరవం సగర్వంగా హిమశిఖరాలు చూసిన రోజు. మదరాసీ అన్న ముసుగును తొలగి తెలుగువాడు కాలరెగరేసిన రోజు. తెలుగు చిత్రసీమలో సాంఘిక, జానపద, పౌరాణిక చిత్రాలలో ఊహాజనిత రూపాలను సజీవంగా సాక్షాత్కరింప చేసిన నందమూరి తారక రామారావు పాలనాపగ్గాలు చేపట్టి తెలుగుజాతికి సరికొత్త మార్గ నిర్దేశనం చేసిన రోజు.



తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన నందమూరి తారకరామారావు జనవరి 9వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుజాతి చరిత్రలో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతం అయింది.



అప్పటివరకు నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం పార్టీ రాకతో స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నది. పేదవాడి ఆకలిని, మధ్యతరగతి బాధలను గురించి ఆలోచించి వాటిని తీర్చేందుకు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్నన్ని రోజులు పరితపించి పోయారు. మనిషి కనీస అవసరాలైన ఆహారం, వస్త్రం, నీడ కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత నిచ్చారు.



పేదవాని ఆకలి తీర్చేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి, అప్పట్లో ఆర్థిక నిపుణులను సైతం ఆశ్చర్య పరిచారు. ఆర్థిక అవసరాలు, మౌలిక సదుపాయాలు కల్పించటమే కాదు, సామాజిక మార్పు కోసం ఎన్టీఆర్ ఎన్నో విధాన నిర్ణయాలు గైకొన్నారు. తనను అమితంగా ఆరాధించే ఆడపడుచులకు నిజమైన 'అన్న'గా నిలిచారు. పురుషులతో సమానంగా ఆడపడుచులకు ఆస్తిలో హక్కు కల్పించారు.



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నప్పటికీ, తెలుగునేలపై కొన్ని ప్రాంతాలలో పెత్తందార్ల వ్యవస్థ నడుస్తుండేది. పేద, బడుగు, బలహీన వర్గాలు పెత్తందార్ల క్రింద 'బాంచన్ దొరా నీ కాల్మొక్తా అనే చందాన బిక్కు బిక్కు మంటూ బతికేవారు. ఆ విధమైన పెత్తందారీ వ్యవస్థను రద్దు పరచిన ఎన్టీఆర్ ఆయా వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం కల్పించారు. అంతేగాక వారికి రాజ్యాధికారం లో భాగం కల్పించారు. ఫలితంగా ఆయా వర్గాల నుంచి ఎంతోమంది నాయకులు తయారయి నేడు రాజకీయ స్రవంతిలో ఉన్నత పదవులలో కొనసాగుతున్నారు.



మాండలిక వ్యవస్థ ఏర్పాటు ద్వారా పాలనను పేదవాని గడప వద్దకు చేర్చారు. మండల కమిషన్ సిఫార్సులు అమలు పరచడం ద్వారా బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ లు కల్పించారు. ఆయా వర్గాలలో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ పట్ల చెక్కుచెదరని ఆదరాభిమానాలు వుండటానికి నాడు ఎన్టీఆర్ తీసుకున్న సాహసోపేత సంచలన నిర్ణయాలే కారణం.



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే బహిరంగంగా లక్షలాది మంది సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్. తెలుగుదనం ఉట్టిపడే నిండైన విగ్రహం తో పండిత పామరులు సైతం అచ్చెరువొందెలా స్వచ్ఛమైన తేట తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన ఎన్టీఆర్ అదే సభా వేదికపై నుంచి ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తానని అశేష జనసమూహానికి బహిరంగంగా మరోమారు వాగ్దానం చేశారు.



# హిమశిఖరంపై తెలుగు కీర్తి బావుటా

## యువత భవితకు బంగరుబాట వేసిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ అధినేతగా చంద్రబాబు తెలుగుజాతి కీర్తిప్రతిష్టలను హిమశిఖరాలకు చేర్చారు. దేశరాజకీయ యవనికపై తెలుగుదేశం చిత్రాన్ని సూపర్ హిట్ చేశారు. సంక్షేమానికి అభివృద్ధిని జోడించి పాలనలో సరికొత్త ప్రామాణికాలు సృష్టించారు. మౌలిక సదుపాయాలు. ఉద్యోగ. ఉపాధి అవకాశాల కల్పనతో పల్లెసీమల స్వరూపాన్ని మార్చారు. తన విజన్‌తో గ్రామీణ జీవన వికాసానికి కొత్త రూపునిచ్చారు. ఫలితంగా అట్టడుగువర్గాల జీవితాలు వికసించాయి. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు జరిపి జీవన ప్రమాణాలు పెంపొందించారు. మారుమూల పల్లెల్లో విద్యాభ్యాసం చేసిన యువకులు ఎందరో ఖండాంతరాలలో తెలుగు ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారంటే అందుకు చంద్రబాబు వివిధ రంగాలలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలే కారణం. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలను తెలుగువారు శాసించే స్థాయికి చేరుకోవడానికి చంద్రబాబు బాటలు వేశారు.







ఎన్టీఆర్ అంటే తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీక. రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పిన యుగకర్త. ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనప్పటికి తెలుగుదేశం పార్టీ రూపంలో ఆయన స్ఫూర్తి అజరామరం అయింది. ఇప్పుడదే స్ఫూర్తితో ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబు నాయుడు తెలుగు ఆత్మగౌరవాన్ని, ఔన్నత్యాన్ని పరిరక్షిస్తూ తెలుగుదేశం పార్టీకి సరికొత్త సొబగులు అద్దుతున్నారు.

ఎన్టీఆర్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతకైనా పోరాడేవారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే ఎన్టీఆర్ సంకల్పం పలు సందర్భాలలో రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను సైతం పక్కకు నెట్టేసింది. రెండు రూపాయలకే కిలో బియ్యం. సంపూర్ణ మద్యనిషేధం అమలు వంటి విషయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని ఆర్థిక రంగ నిపుణులు చేసిన హెచ్చరికలను ఎన్టీఆర్ ఏ మాత్రం ఖాతరు చేయలేదు. ఈ విధంగా ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పాలనాపరమైన సంస్కరణలు ఎన్నింటినో అమలు పరిచారు.









చైతన్యరథం

https://www.telugudesam.org/

# పల్నాడును పీడిస్తున్న కక్కుర్తి 'కాసు'



గురజాల అంటే పల్నాటి పౌరుషం గుర్తొస్తుంది. పౌరుషాలకు, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన గురజాల నియోజకవర్గాన్ని వైసీపీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తన అవినీతికి అడ్డాగా మార్చేశారు. కుట్రలు, కుతంత్రాలు, అక్రమాలు, అవినీతితో గురజాల ప్రతిష్టకే మచ్చ తెచ్చారు.



◆ మూడున్నరేళ్లలో రూ.800కోట్లు స్వాహా ◆ మట్టి మొదలు మద్యం వరకు అన్ని దందాలు మహేశ్ రెడ్డివే

◆ తన దోపిడీ, అవినీతిని ప్రశ్నించారన్న అక్కసుతో అల్పవర్గాలను నెత్తుటికత్తికి బలిచేసిన కసాయి

### బీసీలంటే మహేష్‌రెడ్డికి బీపీనా?

ప్రజలందరూ సమానమేననే భావనతో శతాబ్దాల క్రితమే సహపంక్తి భోజనాలు ద్వారా తెలుగువారి చరిత్ర లోనే పల్నాటి గడ్డ సరికొత్త చరిత్రను లిఖించింది. అలాంటి గడ్డపై ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన కాసు మహేష్‌రెడ్డి కాసులకు విలువిస్తూ కసాయితనానికి నిలువెత్తు ప్రతి రూపంగా నిలిచాడు. డబ్బు బండిల్స్ (నోట్ల కట్టలు) కోసం బడుగు బలహీన వర్గాలను పాతాళానికి తొక్కేస్తున్నారు. అవినీతే ధ్యేయంగా, అక్రమార్జనే ఊపిరిగా బతుకుతున్న కసాయి కాసు... బీసీలపై ఎక్కడలేని బీపీతో రెచ్చిపోతున్నాడు. తన అక్రమాలకు సహకరించడం లేదన్న అక్కసుతో బలహీనవర్గాల వారిపై దమనకాండకు పాల్పడుతున్నాడు. ఎమ్మెల్యేగా ఎన్నికైంది మొదలు మూడున్నరేళ్లలో అల్పవర్గాలపై అధిపత్యం సాధించే క్రమంలో ఒక్క గురజాలలోనే ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులపై కన్నెర్రజేశాడు. రాజునాయక్, బత్తుల సుబ్బులు, సైదు జాను, దోమతోటి విక్రమ్, పురంశెట్టి అంకులు, నీలకంఠ బాబు, పిచ్చయ్య యాదవ్, ఖాదర్‌బాషా, షేక్ అలీషా, ఆశంలను అత్యంత దారుణంగా హతమార్చారు. క్వారీలో పనిచేసినందుకు డబ్బులు అడిగితే 5గురు వడ్డెర కార్మికుల్ని కత్తులతో పొడిచి పేగులు బయటేసి హింసించారు. ఇవన్నీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాలతో జరిగినవే.

### అవినీతి కాసు కొండ

లిక్కర్, గ్రావెల్, పేకాట, గంజాయి, మట్టి, రేషన్... ఇతర మాఫియాల నుంచి సంపాదించిన మొత్తంతో కాసు నరసరావుపేటలో రూ.70 కోట్లతో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రూ.60 కోట్లతో ఇల్లు, బెంగుళూరులో రూ.65 కోట్లతో 3 ఎకరాల పొలం కొనుగోలు చేశారు. ఇవికాక విశాఖ, చెన్నై నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశాడు. కరోనా సమయంలో లక్షల మంది ప్రాణాలు కోల్పోతుంటే కాసు మహేష్‌రెడ్డి మాత్రం నాసిరకం బ్లీచింగ్‌ను, కల్తీ మందులను సరఫరా చేసి రూ.90 కోట్ల కొట్టేసి ఆ సొమ్ముతో వైజాగ్‌లో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశాడు. దాచేపల్లి మండలం, గురజాల పట్టణంలో పేకాట క్లబ్బులు నిర్వహిస్తూ రోజుకు రూ.10 లక్షల వరకు ఆర్జిస్తున్నాడు.

### కాసు మద్యం - పోలీసు చోద్యం

పొరుగున ఉన్న తెలంగాణ నుంచి లారీల్లో అక్రమ మద్యం తీసుకొచ్చి గురజాలను మద్యంజాలుగా మార్చేడు. కాసు కల్తీ మద్యం వ్యాపారంలో సాయంత్రానికల్లా నరసరావుపేటలోని తన అడ్డాకు డబ్బులు పంపాలి. అలస్యమైతే తన, మన అనే భేదం లేకుండా దాడులు, హత్యలు జరుగుతాయి. ప్రభుత్వం మద్యం దుకాణాల నుంచి బార్ల వరకు అన్నింటిల్లో అమ్మేది కాసు పంపిణీ చేసే తెలంగాణ మద్యమే. నల్గొండ, మిర్యాలగూడ నుంచి లారీల్లో మద్యాన్ని తీసుకొస్తున్నారు. కొన్ని సమయాల్లో బల్లకట్టుల ద్వారా కూడా రవాణా చేస్తున్నారు. ఈ బాధ్యతను తనకు నమ్మకస్తుడైన పవన్‌రెడ్డితో పాటు కొందరు వైసీపీ స్థానిక జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు అప్పగించాడు.

### గ్రానైట్ దందా

గురజాల నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమలు లేవు, కానీ గ్రానైట్ నుంచి డబ్బులు రాబట్టడం ఒక్క కాసు మహేష్‌రెడ్డికే చెల్లించింది. పర్చూరు, చీమకుర్తి, అద్దంకి తదితర ప్రాంతాల నుంచి పొరుగు రాష్ట్రానికి వెళ్లే గ్రానైట్ లారీలను బెదిరించి ఒక్కో లారీకి రూ.10 వేల చొప్పున గ్రానైట్ సంస్థల నుంచి వసూలు చేయిస్తున్నాడు. ఆ విధంగా సగటున రోజుకు 2 లక్షల ఆర్జిస్తూ గ్రానైట్ దందా కొనసాగిస్తున్నాడు.

### బియ్యం మాఫియా

పేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యాన్ని కూడా బకాసురుడిలా మింగేస్తున్న చరిత్ర కాసు మహేష్‌రెడ్డిది. తెలంగాణాతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని సేకరించి రీసైక్లింగ్ నిర్వహించి కాకినాడ, నెల్లూరు పోర్టులకు తరలిస్తున్నారు. రేషన్ మాఫియా నిర్వహణ కోసం ప్రత్యేకంగా నరసింహారావు అనే వ్యక్తిని ప్రత్యేకంగా నియమించుకున్నారు.

### బొగ్గు లారీలను కూడా వదల్లేదు

నియోజకవర్గంలో ఇటుక బట్టీలు అధికంగా ఉన్నాయి. ఇటుకలు కాల్చడానికి ఉపయోగించే జరియా బొగ్గు... జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి వస్తుంది. బొగ్గు రవాణా లారీలను కూడా వదలకుండా కాసు లారీకి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నాడు. ఎవరైనా అడిగిన మొత్తం చెల్లించకుంటే ఇటుక మరియు సున్నపుబట్టీల యాజమాన్యాలపై తెల్లారేసరికి తప్పుడు కేసులు నమోదవుతాయి.

### సున్నపురాయి గనులు

పిడుగురాళ్లలో సున్నపురాయి గనుల నుంచి ప్రతి నెలా మహేష్ రెడ్డి మామూళ్లు అందాల్సిందే. లేకుంటే గనుల యజమానులపై మైనింగ్ అధికారులు దాడులు చేసి అక్రమ కేసులు బనాయిస్తారు. వైసీపీ నేతలు ముగ్గు రాయి గనుల్లో పాగా వేసి వందల కోట్లు దోచుకుంటున్నారు.

### గంజాయి, గుట్కా అమ్మకాలకు అడ్డాగా మారిన గురజాల

గురజాల పట్టణంలో యథేచ్ఛగా గంజాయి, గుట్కాల అమ్మకాలు జరుగుతున్నాయి. విశాఖ, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన గంజాయి, మాదకద్రవ్యాలు పల్నాడు యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. పోలీసులు తెగించి గుట్కా మాఫియాను పట్టుకున్నా... ఎమ్మెల్యే ఒక్క ఫోన్ కాల్ తో వారిని వదిలేయాల్సి వచ్చింది.

### ప్రభుత్వ భూముల్ని కబళిస్తున్న కాసు

కోడి పిల్లలను గద్దలు తన్నుకుపోయినట్లు ప్రభుత్వ భూములన్నింటినీ కాసు మహేష్‌రెడ్డి దోచేస్తున్నాడు. పిడుగురాళ్లలోనే కోణంకి గ్రామంలో 100 ఎకరాలు, మాచవరం లో 70 ఎకరాలు, దాచేపల్లి మండలం పొందుగులలో 30 ఎకరాలు, గురజాలలో 232 ఎకరాల ప్రభుత్వ భూమిని కాసు కబళించాడు. పేర్లు మార్చి బినామీలు, కుటుంబ సభ్యుల పేర్లతో సర్కారు భూముల్ని తన వసం చేసుకున్నాడు. తెలుగుదేశం హయాంలో పొందుగుల గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని కూడా ఈ గద్ద మింగేసింది.

### మట్టి మాఫియా

ఎవరికైనా మట్టి కావాలంటే తప్పనిసరిగా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తుల నుంచే తీసుకోవాలి. లేకుంటే సాయంత్రంకల్లా కేసులు నమోదవుతాయి. గతంలో ఫ్రీగా దొరికిన మట్టి ఇప్పుడు ఒక్కో ట్రాక్టర్‌కు రూ.3 వేలకు, ఒక్కో లారీకి రూ.20 వేలకు కొనాల్సిన దుస్థితి. ప్రభుత్వ భూములు, చెరువుల్లో మట్టి తవ్వి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

### రియల్ ఎస్టేట్ మాఫియా

అనధికారికంగా లేఅవుట్లు వేయడం లో ఎమ్మెల్యే దిట్ట. పిడుగురాళ్ల హైవే సమీపంలో మెడికల్ కాలేజీ వస్తుందనే ముందస్తు సమాచారంతో అతి తక్కువ ధరకు రైతుల నుంచి భూములు కొని లేఅవుట్లు వేసి వందల కోట్లు సంపాదించాడు. ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి పల్నాడులో నయా రియల్టర్ అవతారమెత్తిన కాసు ఈ నాలుగేళ్లలోనే కోట్లు గడించాడు.

### అవినీతికి అడ్డాగా మున్సిపాలిటీ

మున్సిపాలిటీ ద్వారా ప్రజల ముక్కుపిండి వసూలు చేయడం కోసం వెన్నా సిరి ప్రతాప్‌రెడ్డి అనే మున్సిపల్ ఉద్యోగికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాడు. గురజాల టౌన్‌లో అనుమతులు కావాలన్నా కె ట్యాక్స్ చెల్లించాల్సిందే. ఎమ్మెల్యే పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలన్నా, మున్సిపాలిటీలో బ్యానర్లు కట్టాలన్నా, మున్సిపాలిటీలో ఏ ఫైలు కదలాలన్నా ప్రతాప్ రెడ్డికి చెప్పాల్సిందే.

- చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి

### సిమెంటు ఫ్యాక్టరీలను వదలలేదు

కె-ట్యాక్స్‌కు భయపడి మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో ఒక్క కొత్త సిమెంటు ఫ్యాక్టరీ రాలేదు. ఉన్న ఫ్యాక్టరీలు కూడా విస్తరణ పనులను నిలిపివేశాయి. ప్రతి నెలా తప్పనిసరిగా కె-ట్యాక్స్ చెల్లించాలన్న కాసు ఆదేశాలతో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు వణికిపోతున్నాయి. సిమెంటు కంపెనీల్లో రోజువారి కూలీలు మొదలు... ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టు వరకు అన్నీఎమ్మెల్యే చెప్పిన వారికే అప్పగించాలి. లేకుంటే ఫ్యాక్టరీ మూతబడటం ఖాయం. సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణానికి భూములిచ్చిన వారి కుటుంబాలకు ఆ కంపెనీల్లో ఉద్యోగాలివ్వడం అనేది తరతరాలుగా వస్తున్న అనవాయితీ కానీ ఇప్పుడు ఎమ్మెల్యే కె-ట్యాక్స్ దెబ్బకి భూములిచ్చిన వారికి బదులుగా తనకు కాసులిచ్చిన వారినే మహేష్ రెడ్డి ఉద్యోగాల్లో కొనసాగనిస్తున్నాడు..